


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 265 సోమవారం, అక్టోబర్ 12 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

## జేబులో చెల్లని ప్లాస్టిక్ కార్డు..
# చేతిలో అప్పుల బిల్లు!

- ఆరోగ్య పథకం పేరుతో ఉద్యోగులను నిలువుదోపిడీ
- కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు కాని కార్డులు.. బలవంతపు అమలుపై ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆగ్రహం!

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) పూర్తిగా విఫలమైందని, ఇది ఉద్యోగుల పాలిట భరించలేని గుదిబండగా మారిందని ఉద్యోగ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బలవంతంగా, అప్రజాస్వామికంగా, అమానుషంగా, ఎవరి అనుమతి లేకుండా ప్రారంభించిన ఈ ప్రక్రియ ప్రస్తుతం పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**ఆరోగ్య కార్డులు ప్లాస్టిక్ ముక్కలేనా?**
ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య కార్డులు ప్రస్తుతం ఉద్యోగుల చేతిలో ప్లాస్టిక్ ముక్కలుగా మిగిలిపోయాయి. ఆరోగ్య పథకంపై ఉద్యోగుల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సరైన చర్చలు జరపకుండా, ఒప్పందాలు కుదుర్చుకోకుండానే ప్రభుత్వం హడావుడిగా అమలుకు సన్నద్ధమవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విమర్శలు వస్తున్నాయి.

**కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవమానం.. ప్రత్యక్ష అనుభవం!**
ప్రత్యక్ష అనుభవాల ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే, రాష్ట్రంలోని ఏ ఒక్క కార్పొరేట్ ఆసుపత్రి కూడా ఈ ఆరోగ్య పథకం కార్డును ఖాతరు చేయడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. యశోద, అపోలో, కేర్, కిమ్స్, మెడికవర్ వంటి ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగులు ఆరోగ్య కార్డు చూపిస్తే ముఖం మీదనే "మీ కార్డు ఇక్కడ చెల్లుబాటు కాదు" అని చెబుతున్నారని వాపోతున్నారు. పైగా "మీకు ప్రైవేటు వైద్య బీమా ఉందా?" అని ఎదురు ప్రశ్నిస్తున్నారని చెబుతున్నారు. ఒకవేళ లేకపోతే "మీరు ముందు మీ సొంత డబ్బులు పెట్టి చికిత్స చేయించుకోండి. తర్వాత మీ శాఖ నుంచి వైద్య ఖర్చుల తిరిగి చెల్లింపు పొందండి. మాకు సంబంధం లేదు" అని నిర్మొహమాటంగా చెబుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగదు చెల్లించకుండానే వైద్యం అందుతుందన్న మాట కేవలం కాగితాలకే పరిమితమైందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు వేస్తున్న ప్రశ్నలు! ఈ నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై ఉద్యోగ సంఘాలు అనేక ప్రశ్నలు సంధిస్తున్నాయి.

- గతంలో పేరుకుపోయిన పెండింగ్ వైద్య బిల్లులను పూర్తిగా చెల్లించారా?
- నగదు చెల్లించకుండానే చికిత్స అందించేందుకు ఎన్ని ఆసుపత్రులు అంగీకరించాయి? ఆ జాబితా ఎక్కడ?
- ఆసుపత్రుల యాజమాన్యాలతో ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకుంది?
- ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ప్యాకేజీ ధరలకు కార్పొరేట్ ఆసుపత్రులు చికిత్స చేయడానికి ఎలా అంగీకరిస్తాయి?
- ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన మొత్తాన్ని, ప్రభుత్వ వాటాగా నిర్ణయించిన 15 శాతాన్ని సకాలంలో ధర్మకర్తల మండలికి జమ చేశారా?
- ఆరోగ్య కార్డులు జారీ చేయడానికి ముందే ఈ విధివిధానాలు, మార్గదర్శకాలను ఎందుకు స్పష్టంగా ప్రకటించలేదు?

**ఆరోగ్య పథకం తప్పనిసరి కాదు.. ఉద్యోగి ఇష్టానికే వదలాలి!**
ఇలాంటి నాసిరకమైన, నిరుపయోగకరమైన, నాణ్యతలేని ఆరోగ్య పథక ధర్మకర్తల మండలి కబంధ హస్తాల నుంచి ఉద్యోగులకు విముక్తి కల్పించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్య పథకం తప్పనిసరి కాకుండా ఉద్యోగుల ఇష్టానికి వదిలేయాలి. ఎవరికి ఇష్టమైతే వారు మాత్రమే చేరే విధంగా ఐచ్ఛికంగా మార్చాలి. అందరూ తప్పనిసరిగా ఇందులో ఉండాలనడం అన్యాయం, దుర్మార్గం, ని ఉద్యోగ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**సంఘ నాయకుల వైఫల్యం.. ఉన్నత న్యాయస్థానమే శరణ్యం!**
ఆరోగ్య పథక ధర్మకర్తల మండలిలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు ఈ విషయంలో మౌనం వహించడం, ఉద్యోగులను ఈ పరిస్థితి నుంచి రక్షించలేకపోవడం దారుణమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంఘాలు తమకు విముక్తి కల్పించకపోతే, ఉద్యోగులందరూ విడతలవారీగా బృందాలుగా ఏర్పడి గౌరవ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి, ఈ వ్యవస్థ నుంచి బయటపడక తప్పదని ఉద్యోగ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.



రావుల రాజేశం
జర్నలిస్టు, రచయిత, వ్యాసకర్త, సామాజికవేత్త,
హైదరాబాద్.

## సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై
# రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి



**హైదరాబాద్ :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు.

# ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్
## - 25 నగరాలకు మెట్రో సేవలు



**న్యూ ఢిల్లీ :** దేశాభివృద్ధనే మంత్రంగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్ మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని కొనియాడారు. రక్షణ పరికరాల తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. 12 ఏళ్లలో అనేక రంగాల్లో మార్పులు తెచ్చినట్లు చెప్పారు. తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. తమిళనాడు అభివృద్ధికి అండగా ఉండటంతో పాటు విజయ్ ప్రభుత్వానికి చేయూత అందిస్తామన్నారు. చెన్నైలో రూ.13 వేల కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో 5 నగరాలకే పరిమితమైన మెట్రో రైలు సేవలు ఇప్పుడు 25 నగరాలకు విస్తరించాయని గుర్తుచేశారు. ప్రభుత్వ అధినేతగా తన 25 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. "కొన్ని రోజుల క్రితం మీ అందరి ఆశీస్సులతో ప్రభుత్వాధినేతగా నేను 25 ఏళ్ల ముఖ్యమైన మైలురాయిని పూర్తిచేశాను. నేనెప్పుడు కూడా రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందనే మంత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగాను. ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్రాల అంచనాలను నేను స్వయంగా అర్థం చేసుకున్నాను. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించడం సహా ప్రతి రాష్ట్రం తమ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేశాను.

## అర్హతలు తేలకముందే ప్రమోషన్లా..?
# ఐటీఐల్లో సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు

**హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం**
తెలంగాణలోని ఐటీఐల్లో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ల (ఏటీవో) రెగ్యులరైజేషన్, సీనియారిటీ, డీటీవో పదోన్నతుల వ్యవహారం వివాదానికి దారితీస్తోంది. 2023లో జరిగిన ఏటీవోల రెగ్యులరైజేషన్‌లో నిబంధనలను పక్కన పెట్టి కొందరికి ప్రయోజనం కల్పించారనే ఆరోపణలపై ఇప్పటికే నిరుద్యోగులు, సామాజికవేత్తలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో డీటీవో ప్రమోషన్ల కోసం సీనియారిటీ జాబితాలను ప్రకటించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో స్థానికులకు మాత్రమే ఏటీవో పోస్టుల్లో రెగ్యులరైజేషన్ కల్పించాలనే నిబంధనలు, 610 జీవో అమల్లో ఉన్నప్పటికీ.. నిబంధనలకు విరుద్ధంగా ఏడుగురు నాన్ లోకల్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన వారికి ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలు ఉన్నాయి. వారికి కూడా ప్రస్తుతం డీటీవో పదోన్నతులు కల్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నియామకాల చట్టబద్ధతపై స్పష్టత రావాల్సి ఉండగానే ప్రమోషన్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం ఏమిటని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఏటీవోల రెగ్యులరైజేషన్ సమయంలో ఎవరు డబ్బులు వసూలు చేశారు? త్రీమెన్ కమిటీ అధికారులు నిబంధనల్లో ఎందుకు మార్పులు చేశారు? అవసరమైన యోగ్యతా ధ్రువపత్రాలు లేని వారికి ఉద్యోగాలు ఎలా కల్పించారు? అనే అంశాలపై ఏసీబీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల దర్యాప్తు కొనసాగుతోందని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలు, దర్యాప్తు అంశాలపై సంబంధిత శాఖలు పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హడావిడిగా డీటీవో పదోన్నతుల కోసం సీనియారిటీ జాబితాలను ప్రకటించడం పట్ల సామాజికవేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకుల పరిధిలో ప్రకటించిన జాబితాలో మొత్తం 223 మంది ఉండగా, వారిలో సుమారు 60 మందికి నిబంధనల ప్రకారం అవసరమైన అర్హత పత్రాలు లేవని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ అంశంపై పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. ముందుగా 2023 ఏటీవోల రెగ్యులరైజేషన్‌పై జరుగుతున్న దర్యాప్తును పూర్తిచేసి, స్థానికత, విద్యార్హతలు, యోగ్యతా ధ్రువపత్రాలు, నియామక నిబంధనలు, సీనియారిటీపై స్పష్టత తీసుకురావాలని సామాజికవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు డీటీవో ప్రమోషన్ల ప్రక్రియను, ముఖ్యంగా 2023కు సంబంధించిన ప్రమోషన్ జాబితాను నిలిపివేయాలని వారు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నియామకం లేదా ప్రయోజనం పొందినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## హైదరాబాద్‌లో రెండు రోజుల్లో 480 మంది
# మందుబాబుల పట్టివేత

- హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు.. రెండు రోజుల్లో 480 మంది మందుబాబుల పట్టివేత



**హైదరాబాద్, అక్టోబర్ 11:**
మద్యం మత్తులో వాహనాలు డ్రైవ్ చేయొద్దంటూ అటు ప్రభుత్వం.. ఇటు ట్రాఫిక్ పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. ఆశించిన రీతిలో ఫలితాలు సాధించట్లేదని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ లక్ష్యంగా.. నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన తనిఖీల్లో 480 మందికి పైగా వాహనదారులు మద్యంమత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వీరిలో 411 మంది ద్విచక్ర వాహనదారులే ఉండడం గమనార్హం. అరెస్టయిన వారిలో అత్యధికంగా 30 మంది ఆటో డ్రైవర్లు, 38 మంది కార్ డ్రైవర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లో బీఏసీ పాయింట్లు 300 దాటిన వారు నలుగురు పట్టుపడ్డారని.. దీన్ని బట్టి ప్రమాదస్థాయిని అర్థం చేసుకోవచ్చని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

## యువత రీల్ లైఫ్ కాదు..
# రియల్ లైఫ్‌లో బతకాలి



**హైదరాబాద్ :** సిద్దిపేట జిల్లా, అక్టోబరు 11 : సిద్దిపేట యువతతో (ఆదివారం) నిర్వహించిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పలు సూచనలు చేశారు. రీల్ లైఫ్ కాదని.. రియల్ లైఫ్‌లో బతకాలని యువతకు మార్గనిర్దేశం చేశారు. వారు ఆన్‌లైన్ గేమ్స్ ఉచ్చులో పడొద్దని.. డ్రగ్స్, వ్యసనాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. యువత లక్ష్యాన్ని చేరుకోవాలంటే టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని తెలిపారు. లక్ష్యంపై దృష్టి పెట్టాలని.. అప్పుడే విజయం సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సిద్దిపేటలో నాణ్యమైన కోచింగ్ వంటి పలు అంశాలపైనా హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అభివృద్ధిలో సమూల మార్పునకు కారణమైందని హరీశ్‌రావు తెలిపారు. ఒకప్పుడు ఈ రాష్ట్రానికి నీళ్లు రావన్నవాళ్లే.. ఇప్పుడు కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు అభివృద్ధికి గుండెకాయలయ్యాయని అంటున్నారని చెప్పారు. తెలంగాణ వచ్చాక పంట దిగుబడులు భారీగా పెరిగాయని వెల్లడించారు. ఒకప్పుడు భూమి, ఆస్తి.. ఇప్పుడు ఆదాయ వనరు అని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ విజనరీ పర్సన్.. ఫైటర్ అని హరీశ్‌రావు అభివర్ణించారు. తెలంగాణ భవిష్యత్తు అద్భుతమని.. దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. పదవుల కోసం ఈ రాష్ట్ర నినాదాన్ని వాడుకోలేదని చెప్పారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితి
## సీజేఐకు కలిసి ఫిర్యాదు చేస్తాం’




**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించింది. ఓట్ల చోరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతి పత్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శిం చిం ది. మోదీ, షా కలిసి దేశంలో ప్రజాస్వా మ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిం చింది. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించింది. నిరసనకారులను అణచివేయడానికి దిల్లీలో ఏకంగా సుమారు 32,000 మంది పోలీసులను మోహరిం చారంటేనే, మోదీ ప్రభుత్వంలో ఎంతటి భయం దాగి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేసింది. ఆదివారం బెంగళూరులో నిర్వహించిన మీడి యా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షు డు మల్లిఖార్జున ఖర్గే మోదీ సర్కార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ‘ఈసీ వ్యవహారంపై సీజేఐక ు లేఖ రాశాం’ ఈసీ నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాసినట్లు వివరించారు. సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ సహా ఇతర కీలక నేతలతో కలిసి సీజేఐను కలవనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ శాఖలో భారీ కుంభకోణం: నిబంధనలు తుంగలో తొక్కి 60 మంది అనర్హులకు రెగ్యులరైజేషన్ - ఐదు కోట్ల వసూళ్ల ఆరోపణలు

హైదరాబాద్‌లిజోర్దార్ ప్రతినిధి

**1. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు:**
తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ల (ఘూ) రెగ్యులరైజేషన్ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయి. తేదీ 03-05-2023న ప్రొసీడింగ్ నంబర్ సి3/354/2023 ద్వారా అప్పటి ఇన్‌ఛార్జ్ కమిషనర్ విష్ణువర్ధన్ రెడ్డి 223 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రక్రియలో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు, స్టేట్ కమిషనరేట్‌లోని కొందరు కీలక అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**2. అర్హత లేకున్నా రెగ్యులర్ - అసలేం జరిగింది?:**
రెగ్యులర్ అయిన 223 మందిలో సుమారు 60 మందికి ఎలాంటి అర్హత లేదని, సాంక్షన్ పోస్టులు లేని చోట కూడా రెగ్యులర్ చేశారని ఫిర్యాదు. వీరిలో చాలా మందికి తప్పనిసరి అయిన సి.టి.ఐ (జతీఖ్‌ట్ ×అర్‌తీబష్ఠీశీతీ ఎతీఖుఱఅఱఅస్త్ర) అర్హత కూడా లేదు. యోగ్యత లేని వారికి, పోస్టులు లేని వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆధారాలతో సహా బాధితులు వాపోతున్నారు.

**3. ఒక్కో పోస్టుకు లక్ష నుంచి మూడు లక్షల్లో వసూళ్లు?? -**




**ఐదు కోట్ల దందా?:**
ఈ రెగ్యులరైజేషన్ వెనుక భారీ మనీ ట్రాన్సాక్షన్ జరిగిందనే ఆరోపణ సంచలనం రేపుతోంది. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కో పోస్టుకు రూ.1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు బ్రోకర్ల ద్వారా వసూళ్లు చేసి, మొత్తంగా సుమారు రూ.5 కోట్ల వరకు దండుకున్నారని ప్రచారం జరుగుతోంది. అధికారులు, బ్రోకర్ల కుమ్మక్కుతోనే అనర్హులకు కొమ్ములు వచ్చాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

**4. అర్హులకు తీవ్ర అన్యాయం:**
అన్ని అర్హతలు, యోగ్యతలు ఉండి, ఏళ్ల తరబడి సర్వీస్ చేసిన 16 మంది అర్హులైన కాంట్రాక్ట్ ఘూ లకు మాత్రం రెగ్యులరైజేషన్‌లో మొండిచేయి చూపారని ఆరోపణ. అనర్హులకు రెగ్యులర్ చేసి, అర్హులను పక్కన పెట్టడం వెనుక భారీ కుట్ర ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**5. నిద్రపోతున్న విజిలెన్స్, ఏసీబీ?:**
ఇంత భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చినా, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏసీబీ శాఖలు మౌనం వహించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమాలపై లోతైన విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు, బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, 223 మంది రెగ్యులరైజేషన్ జాబితాను పునఃపరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని బాధితులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఛత్రపతి శివాజీని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీజేపీ: జగ్గారెడ్డి




**సంగారెడ్డి, అక్టోబర్11:**
ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను ఓ మతానికి పరిమితం చేయడం కరెక్ట్ కాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి స్పష్టం చేశారు. చరిత్రని వక్రీకరించి ఛత్రపతి శివాజీని రాజకీయ లబ్ధి కోసం బీజేపీ వాడుకుంటుందంటూ మండిపడ్డారు. ఆదివారం సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు ఆయన భూమి పూజ చేశారు.అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ వద్ద ముస్లిం అధికారులు కూడా పని చేశారని గుర్తు చేశారు. ఆయనకు కులం, మతంతో సంబంధం లేదని అన్నారు. రాజ్యంలోని ప్రజల బాగోగులు, రాజ్య భద్రతే శివాజీకి ముఖ్యమని స్పష్టం చేశారు. ఛత్రపతి గొప్ప వీరుడని.. ఆయన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా యువతకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు.

# కరెంట్ కోతలను నిరసిస్తూ సబ్‌స్టేషన్ వద్ద రైతుల వంటవార్పు



**జడ్చర్ల :** విద్యుత్ కోతల వల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలానికి చెందిన ఊర్కొండపేట, జాకినాలపల్లి రైతులు ఆదివారం జాకినాలపల్లి -- సబ్ స్టేషన్ వద్ద వంటవార్పు ) తో నిరసన తెలిపారు. ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ , రైతులు మాట్లాడుతూ సాగు కోసం అప్పులు చేసి, పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు.అన్నదాతలకుపొలాలకు నీరు పెట్టాల్సిన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాల తో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించే రైతన్నకు కనీసం సక్రమంగా విద్యుత్ సరఫరా కూడా అందడం లేదని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించడం ప్రభుత్వాల బాధ్యతని గుర్తు చేశారు. విద్యుత్ కోతలను నివారించి, నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు రామాంజనేయులు, సూక్కపురం అంజయ్య, శ్రీధర్ రెడ్డి, కటమోని జంగయ్య, ఆలకుంట మల్లేష్, కప్పర చంద్రయ్య, సురేందర్,సాయి రెడ్డి, మోటపురం యాదయ్య, బాల్‌రాజ్ , సిరిగిరి జంగయ్య, జల్లయ్య, పోలే కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్‌పై స్పీడ్ లిమిట్ తగ్గించండి - రవాణా శాఖ కమిషనర్‌కు సజ్జనర్ విజ్ఞప్తి

**హైదరాబాద్ :** హైదరాబాద్: హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్‌పై) ప్రమాదాలు పెరుగుతున్నాయి. వాహనాల అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఓఆర్ఆర్‌పై ప్రస్తుతం అమలులో ఉన్న గరిష్ఠ వేగ పరిమితిని గంటకు 120 కి.మి. నుంచి 100 కి.మి.కు తగ్గించాలని కోరుతూ ఇటీవల హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తికి లేఖలో విజ్ఞప్తి చేశారు.సచివాలయంలో విస్తృతంగా చర్చఈ అంశంపై రవాణాశాఖ కమిషనర్ హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్)కు అక్టోబరు 9న లేఖ రాశారు. సరైన అధ్యయనం లేకుండానే గతంలో ఓఆర్ఆర్‌పై వేగ పరిమితిని పెంచారని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. శాస్త్రీయ అధ్యయనం లేకుండానే 2023 జులైలో ఇక్కడి వేగ పరిమితిని 120 కిలోమీటర్లకు పెంచారని ఆయన పేర్కొన్నారు. అయితే ఓఆర్?ఆర్‌పై వేగపరిమితి 2023 జులై 27 వరకు 100 కిలోమీటర్లుగా ఉండేది. ఈ సంవత్సరం జులై 28వ తేదీ నుంచి గరిష్ఠ వేగాన్ని 120 కిలోమీటర్లకు పెంచడంతోనే ఈ రోడ్డుపై



ప్రమాదాలు పెరిగాయి. ఈ అంశంపై సెప్టెంబరు 18న సచివాలయంలో విస్తృతంగా చర్చలు జరిగాయి.ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు సంయుక్త తనిఖీల్లో తెలిసిందని సీపీ సజ్జనార్? తన లేఖలో పేర్కొన్నారు. ఇవి 'సేఫ్టీ విత్ స్పీడ్' అనే ఓఆర్ఆర్ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఓఆర్ఆర్‌పైకి బైక్?లు రావడం, ఇతర వాహనాలను ఓవర్?టేక్? చేసే సందర్భాల్లో డ్రైవర్లు జిగ్‌జాగ్ పద్ధతిలో వెళ్లడం చేస్తున్నారు. నెమ్మదిగా కదిలే వాటర్ ట్యాంకర్లతో డివైడర్‌పై మొక్కలకు నీరు పోయడం, వాహనాలను ఆకస్మికంగా నిలపడం తదితర చర్యలు కారణంగా అనేక ప్రమదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఓఆర్?ఆర్?పై గరిష్ఠ వేగ పరిమితిని గంటకు 100 కిలోమీటర్లకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో స్పష్టం చేశారు.గరిష్ఠ వేగాన్ని తగ్గించాలి2023 జులై 28 నాటి నోటిఫికేషన్‌తో ఓఆర్ఆర్‌పై తొలి రెండు లేన్లలో గరిష్ఠ వేగ పరిమితిని గంటకు 120 కి.మి.కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కనిష్ఠ వేగాన్ని 80 కి.మి.గా నిర్ణయించారు. శాస్త్రీయ పద్ధతిలో అ ఇలంబర్తి తన లేఖలో పేర్కొన్నరు. ఓఆర్?ఆర్?పై వేగ ప? అధికారులు గుర్తించారు. కనీసం 30 అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. 120 కిలోమీటర్ల వేగపరిమితి ఉన్న 2016 సంవత్సరంలో 1545, 2017లో 1562 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు తగ్గించారు. దీంతో 2018 సంత్సరంలో 618 ప్రమదాలు జరగగా, 2019లో 782, 2020లో 641, 2021లో 840, 2022లో 1029కి పరిమితమయ్యాయి. కాగా 2023 గరిష్ఠ వేగాన్ని సవరించి 120 కిలోమీటర్లకు పెంచడంతో 1402, 2024లో - 1592కి పెరిగాయి.

# యువత రీల్ లైఫ్ కాదు.. రియల్ లైఫ్‌లో బతకాలి

**హైదరాబాద్ :** సిద్దిపేట జిల్లా, అక్టోబరు 11 సిద్దిపేట యువతతో (ఆదివారం) నిర్వహించిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పలు సూచనలు చేశారు. రీల్ లైఫ్ కాదని.. రియల్ లైఫ్‌లో బతకాలని యువతకు మార్గనిర్దేశం చేశారు. వారు ఆన్‌లైన్ గేమ్స్ ఉచ్చులో పడొద్దని.. డ్రగ్స్, వ్యసనాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. యువత లక్ష్యాన్ని చేరుకోవాలంటే టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని తెలిపారు. లక్ష్యంపై దృష్టి పెట్టాలని.. అప్పుడే విజయం సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సిద్దిపేటలో నాణ్యమైన కోచింగ్ వంటి పలు అంశాలపైనా హరీశ్‌రావు మాట్లాడారు.తెలంగాణ అభివృద్ధిపై.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అభివృద్ధిలో సమూల మార్పునకు కారణమైందని హరీశ్‌రావు తెలిపారు. ఒకప్పుడు ఈ రాష్ట్రానికి నీళ్లు రావన్నవాళ్లే.. ఇప్పుడు కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు అభివృద్ధికి గుండెకాయలయ్యాయని అంటున్నారని చెప్పారు.



తెలంగాణ వచ్చాక పంట దిగుబడులు భారీగా పెరిగాయని వెల్లడించారు. ఒకప్పుడు భూమి, ఆస్తి.. ఇప్పుడు ఆదాయ వనరు అని చెప్పుకొచ్చారు.మాజీ సీఎం కేసీఆర్ విజనరీ పర్సన్..మాజీ సీఎం కేసీఆర్ విజనరీ పర్సన్.. ఫైటర్ అని హరీశ్‌రావు అభివర్ణించారు. తెలంగాణ భవిష్యత్తు అద్భుతమని.. దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. పదవుల కోసం ఈ రాష్ట్ర నినాదాన్ని వాడుకోలేదని చెప్పారు. పదవులను త్యాగం చేసి ఉద్యమాన్ని నడిపించారని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకున్నాయని వివరించారు.సిద్దిపేటతో అనుబంధం..సిద్దిపేట ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. తాను ఏడుసార్లు పోటీ చేస్తే.. ఆరుసార్లు ప్రత్యర్థులకు డిపాజిట్ రాలేదని చెప్పారు. ఇక్కడి ప్రజలకు ఎదిగిన కొడుకులాంటి వాడిగా ఉంటానని అన్నారు. సిద్దిపేట ప్రేమకు, ఆతిథ్యానికి నిలయమని తెలిపారు. ఒకప్పుడు ఎన్నికల నినాదాలుగా ఉన్న గోదావరి జలాలు, జిల్లా ఏర్పాటు, రైలు కలలను నిజం చేసుకున్నామని వెల్లడించారు.సిద్దిపేటలోనే నాణ్యమైన కోచింగ్.హైదరాబాద్‌లో లభించే నాణ్యమైన కోచింగ్‌ను సిద్దిపేట యువతకు ఇక్కడే అందిస్తున్నామని వివరించారు. యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని చెప్పారు. స్వతంత్రంగా నిలబడగలిగినప్పుడే జీవిత భాగస్వామిని ఎంచుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

# క్యూర్ ప్రాంతంలో ప్రకటనలకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్:**
ప్రాంతంలో తాత్కాలిక, హైపర్‌లోకల్ ప్రకటనలకు సంబంధించి తెలంగాణ ప్రభు త్వం కొత్త మార్గదర్శ కాలు జారీ చేసింది. ప్రతి వార్డుకు ఒక అడ్వర్టయిజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్‌ను నియమించనున్నారు. తాత్కాలిక ప్రకటనలకు గరిష్ఠంగా 3 రోజులు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే హైపర్‌లోకల్ ప్రకటనలకు గరిష్ఠంగా 7 రోజులపాటు అనుమతి ఉండనుంది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసే యాడ్స్‌ను వెంటనే తొలగించడంతో పాటు జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.పబ్లిక్ ప్రాపర్టీ, చెట్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లపై ప్రకటనలు ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం నిషేధించింది. అదేవిధంగా ట్రాఫిక్, పాదచారుల మార్గాలు, సిగ్నల్స్, జజుఎలకు ఆటంకం కలిగించేలా యాడ్స్ పెట్టరాదని ఆదేశించింది. కొత్త మార్గదర్శకాల అమలు బాధ్యతలను జీహెచ్‌ఎంసీ, సీఎమ్‌సీ, ఎమ్ఎమ్‌సీ కమిషనర్లకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించింది.

# పట్టభద్రులు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలి




**మహబూబ్‌నగర్ :**
రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేయిం చుకోవాలని బీఆర్ఎస్ నాయకు డు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేం దర్ రెడ్డి కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగా రెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ నియోజకవర్గంలోని బొమ్మరా స్పేట్, దుద్యాల కొడంగల్ , కొడంగల్ మున్సిపాలిటీ పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ఆదివారం కొడంగల్‌లో ప్రారంభమైంది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకోని కొత్త పట్టభద్రు లు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటు ఉన్న పట్టభద్రులు కూడా తమ ఓటు వివరాలు సరిగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించు కోవాలని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా నమోదు చేసుకోవాల ని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ ప్లాంటు నిర్మాణ వ్యయం భారీగా పెంపు

**మంచిర్యాల జిల్లా:** పెగడపల్లిలో సింగరేణి సంస్థ నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తొలుత వేసిన అంచనాలతో పోలిస్తే ప్రాజెక్టు వ్యయం గణనీయంగా పెరగడం చర్చనీయాంశ ంగా మారింది. 2024-25 లెక్కల ప్రకారం ఈ ప్లాంట్ నిర్మాణ వ్యయం రూ.9,697 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. గతంలో మెగా వాట్‌కు రూ.10.80 కోట్ల వరకు పెట్టుబడి అవసరం అవుతుందని భావించగా, ప్రస్తుతం ఆ మొత్తం రూ.11.99 కోట్లకు చేరింది. నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా నాలుగేళ్ల సమయం పడుతుందని అంచనా వేస్తుండటంతో భవిష్య త్తులో వ్యయం మరింత పెరిగే అవకాశాలు న్నాయి.యూనిట్ విద్యుత్‌కు రూ.5.61 - అదనంగా లైన్ల ఖర్చుఈ ప్లాంటులో ఉత్పత్తి చేసే విద్యుత్‌కు తొలి ఏడాది యూనిట్‌కు రూ.5.61 ఖర్చవుతుందని డిస్కంలు వెల్లడించాయి. దీనికి విద్యుత్ లైన్ల కిరాయి వ్యయంగా యూనిట్‌కు మరో రూ.60 పైసలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు వ్యయం యూనిట్‌కు రూ.5.25కు



మించరాదని జాతీయ సౌర విద్యుత్ సంస్థ ఇటీవల నిర్వహించిన టెండర్లలో తేలినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో థర్మల్ ప్లాంటు ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ ధరపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే విద్యుత్ కొనుగోలు ధరతో పాటు సరఫరా విశ్వసనీయత, అందుబాటు, ఇతర నిర్వహణ ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ డిస్కంల కొనుగోలుకు ప్రతిపాదనపెగడపల్లి ప్లాంటులో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను తొలుత రాజస్థాన్‌కు సరఫరా చేయాల ని యోచించినప్పటికీ, తాజా గా తెలంగాణ డిస్కంలు తామే కొనుగోలు చేస్తామని తెలం గాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ)కి పి టిషన్ దాఖలు చేశాయి. దీనికి అనుబంధంగా తెలంగాణ దక్షిణ డిస్కం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సమర్పించింది. ప్లాంటు నిర్మాణం ప్రారం భమైన తేదీ నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభి ంచడానికి 48 నెలల సమయం పడుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 29న బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు ఈఆర్‌సీ తెలిపింది. ప్రాజెక్టు వ్యయం, విద్యుత్ ఉత్పత్తి ధర, వినియోగదారులపై పడే ఆర్థిక భారాన్ని ఈ విచారణలో పరిశీలించనున్నారు. ఈ ప్లాంటుకు ఒడిశాలోని నైనీ గని నుంచి ఏటా 40 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేయాలని సింగరేణి నిర్ణయించింది. సుమారు 800 కిలోమీటర్ల దూరం నుంచి బొగ్గును రవాణా చేయాల్సి ఉండటంతో రవాణా వ్యయం కూడా కీలకంగా మారనుంది. తెలంగాణలోని సింగరేణి గనులు సమీపంలోనే ఉన్నప్పటికీ, అవసరమైన నాణ్యత కలిగిన బొగ్గు అందుబాటులో లేకపోవడంతో నైనీ గనిపై ఆధారపడుతున్నట్లు సమాచారం.నీటి అవసరాలు - పెట్టుబడికి రుణాలే ఆధారంప్లాంటుకు అవసరమైన నీటి కోసం షట్‌పల్లి వద్ద గోదావరి నుంచి ఒక టీఎంసీ, దేవులవాడ వద్ద ప్రాణహిత నది పంపుహౌస్ నుంచి మరో రెండు టీఎంసీల నీటిని తీసుకోవాలని సింగరేణి ప్రతిపాదించింది. ప్రాజెక్టు మొత్తం పెట్టుబడిలో 75 శాతం నిధులను విద్యుత్ ఆర్థిక సంస్థల నుంచి రుణాలుగా సమీకరించాలని నిర్ణయించింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాంటు నిర్మాణాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
అక్టోబర్ 12 2026



# ఓటు చోరీ ఆరోపణలకు ఆధారాలు చూపాలి




■ బీజేపీ నేత తూర్పాటి రాజు

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆధారాలు చూపాలని బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని విమర్శించారు. ఓటు చోరీ నిజమైతే కాంగ్రెస్ గెలిచిన మూడు రాష్ట్రాలతో పాటు, మిత్రపక్షాలు గెలిచిన మరో మూడు రాష్ట్రాల్లోని ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు క్షమాపణలు చెప్పి విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని కాంగ్రెస్‌కు సూచించారు.

ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పారేపల్లి కొండల్‌రెడ్డి, కందుల సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శులు తిప్పబత్తిని రాజు, గంట సంపత్,అంకటి వాసు, రావుల పూర్ణచందర్, పోచంపల్లి సహదేవ్, పెరుమల్ల దేవగౌడ్, పెరుమళ్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

# జీవశాస్త్ర ఒలింపియాడ్ అధ్యాపకులవిస్తృత అధ్యయన సమావేశం

**భూపాల్ పల్లి జోర్దార్ ప్రతినిధి:**బొంబాయి నగరంలోని హోమి బాబా సైన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, అణు శక్తి నగర్, ముంబై నగరంలో ఐదు రోజులపాటు విస్తృత పరిశోధన తరగతులు నిర్వహించారు. భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారతీయ యువతలో నవ్య అన్వేషణతో కూడిన నూతన పరిశోధనలను అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలో విజయం సాధించడం కోసం జాతీయ సమన్వయకర్తగా టాటా ఫండమెంటల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ (టిఐఎఫ్ ఆర్) వారి సంయుక్త ఆధ్వర్యంలో 30 రాష్ట్రాల నుండి కణ జీవశాస్త్రము మరియు అణు జీవశాన్ని ప్రత్యేకంగా చదివిన అధ్యాపకులను ఎంపిక చేసి ఉచిత వసతి, రవాణా సౌకర్యాలు కల్పించి సదస్సులో పాల్గొన్న అధ్యాపకులకు ప్రయోగ విధానాలు నేర్పించి సైన్స్ లోని వినూత్న పోకడలను ప్రయోగికంగా తెలియజేసి విజ్ఞానాన్ని విస్తృత పరిచారు ఈ కార్యక్రమంలో వివిధ ఐఐటీల శాస్త్రవేత్తలు



మరియు హోమీబాబా నేషనల్ సైన్స్ సెంటర్ యొక్క ప్రొఫెసర్స్ అనుపమ, రేఖావర్తక్, మయూరి రెడ్జే. ఆల్ ఇండియా బయాలజికల్ సైన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శివకుమార్ మీనన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ మోడల్ స్కూల్ ఎడ్లపల్లి మలహర్రావు మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సనుగోజు సతీష్ స్నాత కోత్తర అధ్యాపకులు ఎంపిక చేయబడి పాల్గొన్నారు విస్తృతమైన శిక్షణలో పాల్గొని జీవశాస్త్రంలో ఆధునిక జ్ఞానాన్ని సంపాదించారు.ఇట్టి విజ్ఞానం తమ పాఠశాల, కళాశాల పిల్లలకి బోధించుటలో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై నందుకు ఎంపికైనందుకు టీబీఎస్ఎఫ్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ మరియు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు సహచర అధ్యాపకులు జంబోజి శ్రీనివాస్, రమేష్, భూమయ్య, అశోక్, సూర్య నారాయణ, నాగేశ్వరరావు, మహేందర్ అభినందించారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన వొడితల ప్రణవ్

**హైదరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా దళిత బంధు పథకం సంబంధించి నిధుల విడుదల,నియోజకవర్గంలో దళితుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.
సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



■ బీజేపీ జిల్లా ఎమ్మెల్సీ కన్వీనర్ రామచంద్రారెడ్డి

**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**అయిజ మండలంలోని పులికల్, రాజాపురం గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మెల్సీ కన్వీనర్ ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఓటు నమోదు గడువు 22 రోజులు మాత్రమే ఉందని, అర్హులైన పట్టభద్రులందరూ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, జనార్ధన్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, వీరేష్, సుంకన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్క దాడికి బాలుడికి గాయాలు

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**
హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో వీధి కుక్క దాడి ఘటన కలకలం రేపింది గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు కన్నా రిత్విక్ పై వీధి కుక్క దాడి చేసింది.

ఆదివారం ఉదయం ఇంటి వద్ద చేతులు కడుక్కుంటున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసింది.
దీంతో బాలుడికి గాయాలయ్యాయి వెంటనే కుటుంబ సభ్యులు రిత్విక్ ను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.
గ్రామంలో వీధి కుక్కలతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సత్వరమే గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం తగు చర్యలు తీసుకొని వీధి కుక్కల నుండి గ్రామస్తులను కాపాడాలని గ్రామస్తులు కోరారు.



# వైభవంగా హుజురాబాద్‌లో
## రెండవ రోజు బతుకమ్మ సంబరాలు



■ కులమతాలు పార్టీలకు అతీతంగా మహిళల ఐక్యతకు ప్రతీక బతుకమ్మ లిచైర్‌పర్సన్ సుహాసిని

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణంలో బతుకమ్మ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కులమతాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.హుజురాబాద్‌లో బతుకమ్మ వేడుకలకు ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు.పట్టణంతో పాటు బోర్నపల్లి,కొత్తపల్లి, ఇప్పలనర్సింగాపూర్, దమ్మక్కపేట,ఇందిరానగర్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లోనూ బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు.వేడుకలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తగిన సౌకర్యాలు కల్పించారు.వైస్ చైర్‌పర్సన్ గూడూరు అంజలి,వార్డు కౌన్సిలర్ల పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఉత్సాహంగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

# గురువు ఆశీస్సులు పొందిన ఐపీఎస్ పుల్ల కరుణాకర్

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిది:**కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి పుల్ల కరుణాకర్ ఆదివారం హుజురాబాద్‌లోని కరీంనగర్ జిల్లా టీఎస్‌జీఆర్‌ఈఏ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ పాషా స్వగృహానికి వెళ్లి ఆయన ఆశీస్సులు పొందారు. గురువుతో కలిసి అల్పాహార విందులో పాల్గొని కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపారు.ఈ సందర్భంగా ఉస్మాన్ పాషా తన శిష్యుడు ఐపీఎస్‌గా ఎదగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పుల్ల కరుణాకర్‌ను బొకే, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ పాషా



సతీమణి అజ్మా పాల్గొన్నారు.

# గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై దాడి




■ ఐదుగురికి గాయాలు లిపోలీసు వాహనం ధ్వంసం

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం వాయిపేట గ్రామంలో గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై గ్రామస్తులు రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్.
రమేష్, ఏఎస్సై జాదవ్ బలిరాం, హెడ్‌కానిస్టేబుల్ భీంరావు, ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు.
పోలీసు వాహనం అద్దాలు, సెల్‌ఫోన్లు ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు.
గంజాయి సాగు కేసులో నిందితుడిని అరెస్టు చేసిన అనంతరం విచారణకు వెళ్లిన పోలీసులను గ్రామ శివారులో అడ్డుకుని దాడి చేసి, నిర్బంధించినట్లు సమాచారం.
గ్రామ పెద్దల చొరవతో వారు విడుదలయ్యారు.
గాయపడిన పోలీసులు ఆదిలాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ఘనంగా బాలగోపాల్ 17వ సంస్మరణ సభ




**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్‌లోని వీఎల్ఆర్ గార్డెన్‌లో పౌర హక్కుల నాయకుడు బాలగోపాల్ 17వ సంస్మరణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఆయన సేవలను, ఆదర్శాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.
యువత ముందుకొస్తే అన్ని వ్యవస్థల్లో మార్పులు సాధ్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, జేఏసీ చైర్మన్ ఆవునూరు సమ్మయ్య, డాక్టర్ తిరుపతయ్య, న్యాయవాది ముక్కెర రాజు, జీవన్ కుమార్, రమాదేవి, వేల్పుల రత్నం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు,టీఎస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు 2వ విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

■ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాల పక్షాన, దళిత బంధు రెండో విడత నిధుల విడుదల అంశంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ని, పొన్నం ప్రభాకర్ ని, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.
ఈ దసరాలోపు దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, దళిత కుటుంబాలకు 2వ విడత నిధులు విడుదల చేస్తుందని ఆశిస్తున్నాను.
దళిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిరంతరం పోరాడుతాను. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ దసరాలోపే దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేసి, దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నానని కౌశిక్ రెడ్డి తెలిపారు.



# తరగతి గదిలో నిద్రపోయిన బాలుడు
## తాళం వేసి వెళ్లిన సిబ్బంది

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**
తానూర్ మండలం బెంబేర పాఠశాలలో నిర్లక్ష్య ఘటన చోటుచేసు కుంది. రెండో తరగతి చదువుతున్న భీమ్‌రావు తరగతి గదిలో నిద్రపోవడంతో గమనించని పాఠశాల సిబ్బంది తాళం వేసి వెళ్లిపోయారు. పాఠశాల ముగిసినా కుమారుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు



ఆందోళన చెందారు. తరగతి గది నుంచి బాలుడి ఏడుపు వినిపించడంతో స్థానికులు తాళం పగులగొట్టి అతడిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయురాలు, స్కావెంజర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కడప డీఎస్పీగా భవానీ భాధ్యతల స్వీకరణ

కడప నూతన డీఎస్పీగా టీ. భవాని బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ డీఎస్పీగా పనిచేస్తున్న ఆమెను ఉన్నతాధికారులు కడపకు బదిలీ చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కడపలోని డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.
టీ. భవాని స్వస్థలం అనంతపురం జిల్లా కదిరి పట్టణం. హిందూపురంలో ప్రాథమిక విద్య, తిరుపతి విద్యానికేతన్‌లో ఆమె బీటెక్ పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా పనిచేసిన ఆమె తర్వాత కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యారు. తొలుత గుంటూరు వ్యవసాయ కమిషనరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. ఇక 2018 గ్రూప్ 2కి ఎంపికైన ఆమె చాపాడులో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేశారు.



2023 ఆగస్టులో గ్రూప్ 1లో డీఎస్పీ సివిల్‌గా ఎంపికయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం తొలిసారిగా డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. 2026 ఏప్రిల్‌లో కాశీబుగ్గ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆమె.. తాజాగా కడపకు బదిలీ అయ్యారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# గద్వాల కొత్త బస్టాండ్ వద్ద ఆక్రమ నిర్మాణాలు



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:** గద్వాల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా మున్సిపాలిటీ స్థలాల్లో మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ఇటీవల అధికారులు తొలగించిన ఆక్రమణలు, తాజాగా టీ స్టాల్, సామ్‌సంగ్ షాపు పరిసరాల్లో మళ్లీ వెలుస్తు న్నాయని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణతో పాదచారులకు ఇబ్బందులు, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఆక్రమణలను అరికట్టి మున్సిపల్ స్థలాలను కాపాడాలని కోరుతున్నారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కమాన్‌పూర్ బస్టాండ్

**కమాన్‌పూర్,జోర్దార్ ప్రతినిధి:** కమాన్‌పూర్ మండలంలోని పోలీస్ అమరవీరుల బస్టాండ్ ఆవరణలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు గన్నవరం రవి, రాణవేణి లక్ష్మణ్, యువజన నాయకుల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆవరణాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు.
బతుకమ్మ ఆటపాటలతో పాటు దుర్గామాత పూజలు నిర్వహిస్తూ, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# శ్రీరామ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:** రాజోలి మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు ఎం. శ్రీరామ్ రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శ్రీరామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, శిబిరాన్ని ప్రారంభించారు.
ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా దాసారపు ప్రశాంత్

**భూపాలపల్లి జోర్దార్ ప్రతినిది:** టీయూడబ్ల్యూజే హెచ్-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా టేకుమట్ల మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దాసారపు ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సమస్యలను రాష్ట్ర జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని,ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు కృషి చేయాలని సూచించారు.అనంతరం రాష్ట్ర జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా చైర్మన్‌గా అజిత్ కుమార్, సెక్రటరీ జనరల్‌గా ఐ.శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులను సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని నూతన కమిటీకి లచ్చిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**వరంగల్,జోర్దార్ ప్రతినిధి:** వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి పూర్ణాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
తొలిరోజు అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి, శైలపుత్రీ క్రమంలో పూజలు నిర్వహించారు.
ఉదయం వృషభ వాహనంపై, సాయంత్రం మృగ వాహనంపై అమ్మవారి ఊరేగింపు చేపట్టారు. ప్రత్యేక యాగాలు, వేదపారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం--రాజ్యలక్ష్మి దంపతులు రూ.1.50 లక్షల విలువైన అన్నదాన వంట పాత్రలను దేవస్థానానికి అందజేశారు. ఉభయదాతలకు ఆలయ అధికారులు ఆశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

# అర్ధరాత్రి వేళ శాత్రాజపల్లెలో నిర్మాణాల తొలగింపు



- నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారని బాధితుల ఆవేదన

**ముత్తారం,జోర్దార్ ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజపల్లెలో శనివారం అర్ధరాత్రి అధికారులు భారీ తొలగింపు చర్యలు చేపట్టారు. రాత్రి 12 గంటల సమయంలో పోలీసు, అటవీ,రెవెన్యూ, అగ్నిమాపక,సింగరేణి శాఖల సిబ్బంది జేసీబీలతో నిర్మాణాలను తొలగించారు.
తాడిచర్ల-2 బొగ్గు గనికి భూమిని కేటాయించిన నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే,ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించుకున్న కట్టడాలను కూల్చివేయడం అన్యాయమని బాధితులు, గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుటుంబ సమేతంగా ఆదివారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.
శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భద్రకాళి అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆలయ పరిపాలన విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి ఆలయంలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదప డుతున్నాయని వారు పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం



- డాక్టర్ మందాల భాస్కర్

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:** ఆదిలాబాద్ న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాలల చైతన్య సభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-3లో మాలలు,మాల ఉపకులాలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఉపకులాల అభివృద్ధిపై సమగ్ర గణాంకాలు సేకరించి, వెనుకబడిన వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.
అనంతరం సింగర్ అశోక్ తన సొంత ఖర్చులతో తయారు చేయించిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ మందాల భాస్కర్ ఆవిష్కరించారు.ద
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల సంఘం ఓయూ జేఏసీ అధ్యక్షుడు మాదాసు రాహుల్,పండుగ భానుతేజ,జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్,ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్,మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక పొచ్చన్న, ప్రధాన కార్యదర్శి అలుక బుచ్చిబాబు,గౌరవ అధ్యక్షుడు దాగిరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జేబులో హెల్త్ కార్డు.. చేతిలో అప్పుల బిల్లు!

- ఈహెచ్ఎస్ అమలుపై ఉద్యోగుల ఆగ్రహం
- నగదు రహిత వైద్యం అందించాలి.. పథకాన్ని ఐచ్ఛికంగా మార్చాలి: రావుల రాజేశం

**హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలుపై ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని జర్నలిస్టు, రచయిత రావుల రాజేశం పేర్కొన్నారు. హెల్త్ కార్డులు జారీ చేసినప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందడంపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
యశోద, అపోలో, కేర్, కిమ్స్, మెడికవర్ వంటి ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ కార్డులపై చికిత్స పొందేందుకు వెళ్లినప్పుడు కొన్ని సందర్భాల్లో కార్డులు చెల్లవని చెబుతున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుగా సొంత డబ్బులతో చికిత్స చేయించుకుని, ఆ తర్వాత రీయింబర్స్‌మెంట్ పొందాలని సూచిస్తున్నారని, దీంతో ఉద్యోగులపై ఆర్థిక భారం పడుతోందని అన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లుల చెల్లింపులు, నగదు రహిత చికిత్సకు అంగీకరించిన ఆసుపత్రుల జాబితా, ఆసుపత్రులతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు, ఉద్యోగుల వాటాలు, ప్రభుత్వ వాటా చెల్లింపులపై స్పష్టత ఇవ్వాలని రావుల రాజేశం డిమాండ్ చేశారు. పథకం అమలు విధివిధానాలను ఉద్యోగులకు పూర్తిస్థాయిలో వివరించాలని కోరారు.
ఈహెచ్ఎస్‌ను తప్పనిసరి విధానంలో కాకుండా ఉద్యోగుల ఇష్టానుసారం ఎంపిక చేసుకునే ఐచ్ఛిక పథకంగా మార్చాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే ఉద్యోగులు న్యాయపోరాటానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని రావుల రాజేశం డిమాండ్ చేశారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 భూపాలపల్లి డివిజన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) భూపాలపల్లి డివిజన్ నూతన కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య (మొగుళ్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా దాసరపు ప్రశాంత్ (టేకుమట్ల), కోశాధికారిగా కటకం రాజు (రేగొండ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొమురాజు రమేష్, గజనాల మహేందర్, గుర్రం



స్వరాజ్, జాయింట్ సెక్రటరీలుగా గుర్రం శంకర్, బత్తిని విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులుగా సుంకరపల్లి దేవేందర్, క్యాతం వినయ్, వేముల నవీన్, ఆకునూరి సతీష్, బండారి తిరుపతి, బండారి రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ లెనిన్, తడక రాజనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నూతన కమిటీ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
అక్టోబర్ 12 2026

# వీణవంక, కొండపాకలో పోలీసుల కార్డన్ సెర్చ్

- 77 ద్విచక్ర వాహనాలు, 13 ట్రాలీ ఆటోలు, 2 ట్రాక్టర్లకు జరిమానాలు
- అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం.. దసరా వేళ అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ మాధవి పిలుపు



(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)దసరా పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నడుం బిగించారు. వీణవంక మండలంలోని వీణవంక, కొండపాక గ్రామాల్లో పోలీసు బలగాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసీపీ మాధవి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!**

తనిఖీల్లో భాగంగా వీణవంక గ్రామంలో పత్రాలు సరిగా లేని 22 ద్విచక్ర వాహనాలు, 13 ట్రాలీ ఆటోలను గుర్తించి జరిమానాలు విధించారు. కొండపాకలో మరో 40 ద్విచక్ర వాహనాలు, రెండు ట్రాక్టర్లపై నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు నిరంతర నిఘా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు అవసరమైన పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.

**దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి**

దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ మాధవి కోరారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ చేపట్టే చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**సైబర్ మోసాల పట్ల జాగ్రత్త!**

రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని తెలిపారు.

బ్యాంకు ఖాతాల వివరాలు, వ్యక్తిగత సమాచారం, ఇతర రహస్య సంకేతాలను అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతోపాటు సామాజిక మాధ్యమాల వినియోగంపై తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

**బాలల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ**

బాలలపై లైంగిక నేరాల నిరోధానికి ఉద్దేశించిన పోక్సో చట్టంపై తల్లిదండ్రులు, పిల్లలకు అవగాహన కల్పించాలని ఏసీపీ మాధవి సూచించారు. బాలికల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పిల్లల పట్ల ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా వారికి ఏదైనా ప్రమాదం పొంచి ఉందని గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ ప్రత్యేక తనిఖీల్లో హుజురాబాద్ రూరల్ సీఐ శ్రీనివాస్, హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మరియు ముగ్గురు ఎస్ఐలు సుమారు 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చెల్పూర్ గౌడ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



- అధ్యక్షుడిగా పంజాల నాగరాజు.. యువత ఐక్యత, సంఘం అభివృద్ధే లక్ష్యం

హుజూరాబాద్, జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పరిధిలోని చెల్పూర్ గ్రామంలో గౌడ (కౌండిన్య) యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ యువతను ఐక్యంగా ముందుకు నడిపిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా పంజాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పంజాల నవీన్ (సన్నీ), ప్రధాన కార్యదర్శిగా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ, సంయుక్త కార్యదర్శిగా పంజాల సుమంత్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా తరుణ్, కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

**యువత ఐక్యతకు ప్రాధాన్యం**

గౌడ యూత్ ఆధ్వర్యంలో యువతను సంఘటితం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. సంఘం అభివృద్ధితో పాటు యువతలో ఐక్యత, సామాజిక బాధ్యత, చైతన్యాన్ని పెంపొందించేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

**సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి**

గౌడ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచుతూ, సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నికపై గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టానికి ఇరవయి ఒక్క ఏళ్లు

అవినీతిని అరికట్టడానికి,
సమాచార హక్కు మనకు ఆయుధం!
ప్రభుత్వ పనులను తెలుసుకుందాం,
మన హక్కుల గురించి అవగాహన పెంచుకుందాం,
నిజం కోసం ప్రశ్నిద్దాం,
న్యాయం వైపు అడుగులు వేద్దాం!
ప్రజాధనం ఎక్కడ ఖర్చయిందో,
ప్రభుత్వం ఏం చేసిందో,
ప్రశ్నించి తెలుసుకునే హక్కుంది,
ప్రజల చేతిలో గొప్ప శక్తి ఉంది!
మౌనం వీడి గొంతెత్తుదాం,
అన్యాయంపై పోరాడుదాం,
పారదర్శక పాలన సాధిద్దాం,
అవినీతిని దూరం చేద్దాం!
సమాచార హక్కు మన బలం,
ప్రజాస్వామ్యానికి గొప్ప ఫలం,
చైతన్యవంతులమై ముందుకు సాగుదాం,
సత్యన్యాయ సమాజాన్ని నిర్మిద్దాం!

సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది.పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం ,అవినీతి అక్రమాలు తగ్గించే సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి నేటికి సరిగ్గా 21 ఏళ్లు అయింది. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ పలు పౌర సంస్థలు ఎన్నో ఏళ్లు కృషి చేస్తే అప్పటి యూ పి ఏ ప్రభుత్వం అక్టోబర్ 12 .2005 నుండి ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చింది .డా జయప్రకాష్ నారాయణ్ ,అరుణా రాయ్ ,సందీప్ పాండే ,అన్నా హజారే అరవింద్ కేజ్రీ వాల్




లాంటి మేధావులు రాత్రి పగళ్ళు కృషి చేసి పోస్ట్ కార్డ్ ఉద్యమం వివిధ రూపాల్లో చేసిన ఒత్తిడి ఫలించి చట్టం మన ముందుకు వచ్చింది
ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం (భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈ చట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి. సమాచార హక్కు చట్టంలో మట్టుత్తం 6 అధ్యాయాలు, 31సెక్షన్లు ఉన్నాయి.గత ప్రభుత్వం ఈ చట్టాన్ని నీరు గార్చింది ఈ ప్రభుత్వం రాష్ట్ర సమాచార కమిషన్ వేసిన అందులోని సభ్యులు అధికార పార్టీ కి చెందినవారే వివిధ పనుల నిమిత్తం సమాచారం కోరేందుకు వివిధ ఆఫీసులకు వెళ్లిన ఫలితం శూన్యం సమాచార అధికారులు సమాచారం ఇవ్వకపోవడం ఒక వేళ ఇచ్చిన మొక్కుబడి సమాచారం ఇవ్వడం జరుగుతుంది మొదటి అప్పీలు వెళ్లిన ఏమీ లేదు .ఒక వేళ సెక్షన్ 19 (2)ప్రకారం రెండవ అప్పీలు వెళితే రాష్ట్ర కమీషన్ లో పెండింగే అధికారులకు అవగాహన లేదు. దేశ వ్యాప్తంగా సమాచార హక్కు దుర్వినియోగం కాకుండా అడ్డుకున్నవారు హత్యగా వించబడ్డారు.సమాచార ఉద్యమకారులకు రక్షణ లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు బోర్డ్స్ పెట్టాలి అధికారుల పేర్లు పెట్టించాలి.సమాచారం కోరిన నెల రోజుల్లోపు సమాచారం ఇవ్వాలి రాష్ట్ర కమిషన్ లో రెండవ అప్పీల్స్ త్వరగా పరిష్కరించాలి .రాష్ట్ర కమీషన్ అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రజలకు అధికారులకు అవగాహన కల్పించాలి ప్రభుత్వం పెద్ద ఎత్తున సమాచార హక్కు వేడుకలను పండగలా నిర్వహించాలి.సమాచార ఉద్యమకారులను సన్మానించాలి. అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలి.రాష్ట్ర సమాచార కమిషన్ ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలి.

**అక్టోబర్ 12 సమాచార హక్కు చట్టం అమలు లోకి వచ్చిన దినం సందర్భంగా**



**కామిడి సతీష్ రెడ్డి**
**భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# 66వ డివిజన్‌లో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్‌పర్తి 66వ డివిజన్‌లోని గణేష్ నగర్ లో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.దాది సరోజన--బిక్షపతి దంపతులు అమ్మవారి విగ్రహ దాతలుగా వ్యవహరించారు. పురోహితులు దహంగం రమేష్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దాది మధుసూదన్, ఉప్పల రవి, ఉప్పల యుగేందర్, దాది రాజు, గరిగె శ్రీనివాస్, గరిగె నాగార్జున, కామేశ్వర్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, దాది రాజేశ్వర్, వేణు, గరిగె రాజు, దాది నాగరాజు, తోట సంపత్, సురేందర్,మహిళా భక్తులు రజినీ, శైలజ, రజిత, పద్మ, జ్యోతి, కొమురమ్మ, మంజుల, స్వప్న, సౌమ్య, సాంబలక్ష్మి, పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.హుజురాబాద్‌లోని అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెంటాల సుహాసినితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐకమత్యానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించాలని సూచించారు. వేడుకల్లో విద్యార్థినులు రం



గురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 2,052 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం




- అడవి తల్లి బాట 2.0 కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో చింతూరు :గిరిజన కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన అడవి తల్లి బాట 2.0 కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొని, రూ.2,052 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని జనసైనికులకు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ,గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని జనసైనికులకుసూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలా బొజిరెడ్డి,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్,కాకినాడ ఎంపీ ఉదయ్, ఎమ్మెల్యే పంతం నానాజీ,మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుల్లికొండ దొర,జనసేన నాయకుడు కూర్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సాగుపై రైతులకు సీఎం దిశానిర్దేశం

షాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో యాసంగి పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు సూచనలు చేయనున్నారు. షాబాద్ మండలంలోని షాబాద్, మాచనపల్లి, తాళ్లపల్లి రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.నీటి వనరుల వినియోగం, పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన నున్నారు.రైతులు తమ సమీపంలోని రైతు వేదికలకు చేరుకొని కార్య



క్రమంలో పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర కోరారు.

# ఎండీఎంఏ డ్రగ్స్‌తో ఇద్దరు యువకుల అరెస్ట్



- 14 గ్రాముల డ్రగ్స్,నగదు మొబైల్, కత్తి స్వాధీనం

షాబాద్,జోర్దార్ ప్రతినిధి:చేవెళ్ల ఎస్ఓటీ, షాబాద్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎండీఎంఏ డ్రగ్స్‌తో ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. శంకర్‌పల్లి మండలం మిర్జాగూడకు చెందిన మారం వంశీ రెడ్డి, బీరా ప్రవీణ్ కుమార్‌లను నాగర్‌కుంట చౌరస్తాలోని టీ టైం వద్ద పట్టుకున్నారు.వారి నుంచి 13.97 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, రూ.3,500 నగదు,రెడ్‌మీ 5జీ మొబైల్ ఫోన్, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరులో స్టీఫెన్ అనే వ్యక్తి వద్ద నుంచి సుమారు 14 గ్రాముల డ్రగ్స్‌ను రూ.42 వేలకు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. శంకర్‌పల్లి, మోకిలా, కోకాపేట్, నానక్‌రాంగూడ ప్రాంతాల్లో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అభినందించి రివార్డు ప్రకటించారు.

# వరంగల్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టాలు తప్పిన విద్యాబోధన

# తరగతులు పక్కన.. విందులే ముఖ్యమా?

■ అధ్యాపకుల మద్యం, మటన్ విందులపై ఆరోపణలు

**వరంగల్ జోర్ధార్ ప్రతినిధి:** వరంగల్ జిల్లాలో కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ప్రమాణాలు పూర్తిగా దిగజారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన అధ్యాపకులు బోధనను పక్కనబెట్టి విందులు, వినోదాల్లో మునిగితేలుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

**ఏం జరుగుతోంది కళాశాలలో?**

కొందరు అధ్యాపకులు ప్రతి వారానికి ఒకసారి మద్యం, మటన్ విందులు, గొర్రెల విందులు చేసుకుంటున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల తరగతులు సక్రమంగా జరగడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.




**ప్రిన్సిపాల్ ప్రోత్సాహంపై అనుమానం:**

ఈ వ్యవహారాలన్నీ సంగెం ప్రిన్సిపాల్ కనుసన్నల్లోనే, ఆయన ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన ప్రిన్సిపాల్ మౌనంగా ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం:**

ఇంటర్మీడియట్ అనేది విద్యార్థుల జీవితంలో కీలక దశ. సిలబస్ పూర్తి చేయకుండా, విద్యార్థుల సందేహాలు తీర్చకుండా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి భవిష్యత్తు ఏమవుతుందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ఈ వ్యవహారంపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి, హాజరు రిజిస్టర్లు, బోధనా రికార్డులను పరిశీలించి నిజానిజాలను నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీకృష్ణ పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం




**ఇల్లందకుంట జోర్దార్ ప్రతినిధి:** మంచిర్యాల పట్టణానికి చెందిన శ్రీకృష్ణ పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సింగం వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో పాటు, వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో మొత్తం 105 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు పిల్లల్లో కనిపించే సాధారణ అనారోగ్య సమస్యలు, పోషకాహారం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ పిల్లల ఆసుపత్రి సిబ్బంది నవీన్, మహేశ్, రమేశ్ , గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్, గ్రామ కార్యదర్శి సుమలత, కారోబారు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పీసీఓఎస్ వంటి సమస్యలు ఉన్న మహిళలు

# చేయాల్సిన వ్యాయామాలు ఇవే..

పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్), హార్మోన్ల అసమతుల్యత, జీవక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న మహిళలు తమ దినచర్యలో బరువులతో చేసే వ్యాయామాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కేవలం నడక, పరుగు వంటి కార్డియో వ్యాయామాలకే పరిమితం కాకుండా కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెబుతున్నారు. శరీరంలో కండరాల పరిమాణం పెరిగితే రక్తంలోని గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించుకునే సామర్థ్యం మెరుగుపడుతుంది. దీనివల్ల ఇన్సులిన్ సున్నితత్వం పెరిగి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం సులభమవుతుంది.



**కండరాల బలం కోసం..**

కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా శరీరంలో వాపును తగ్గించడంలోనూ సహాయపడతాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇన్సులిన్‌ను శరీరం సమర్థంగా ఉపయోగించుకోగలిగినప్పుడు గ్లూకోజ్ వినియోగం మెరుగుపడుతుంది. దీనివల్ల జీవక్రియ ఆరోగ్యానికి ప్రయోజనం కలుగుతుంది. అలాగే పేగుల ఆరోగ్యం, వాటిలో ఉండే సూక్ష్మజీవుల సమతుల్యత మెరుగుపడడానికి కూడా వ్యాయామం తోడ్పడుతుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మార్పులు హార్మోన్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ ఉపయోగపడతాయని తెలిపారు.

**ఆందోళన వద్దు..**

బరువులతో వ్యాయామాలు చేస్తే శరీరం స్థూలంగా మారుతుందని, కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు పెరుగుతాయని కొందరు మహిళలు ఆందోళన చెందుతుంటారు. అయితే బరువులతో వ్యాయామం చేసినంత మాత్రాన ప్రతి ఒక్కరిలోనూ ఈ మార్పులు తప్పనిసరిగా సంభవించవని నిపుణులు చెబుతున్నారు. పీసీఓఎస్‌తో బాధపడుతున్న మహిళలు కూడా తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం గురించి ఆలోచించాలని సూచిస్తున్నారు. వ్యాయామం ప్రారంభించే ముందు అవసరమైతే వైద్యులు లేదా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

**ఆహారపు అలవాట్లూ ముఖ్యమే..**

వ్యాయామంతోపాటు ఆహారపు అలవాట్లపైనా దృష్టి పెట్టాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లు, పప్పుధాన్యాలు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే పదార్థాలతోపాటు కూరగాయలు, పీచు పదార్థాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కొనసాగించడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడం, తగ్గడం వంటి మార్పులను నియంత్రించడంలో తోడ్పడతాయి.

కార్డియో వ్యాయామాలు, కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలు, సమతుల ఆహారాన్ని కలిపి పాటించడం ద్వారా పీసీఓఎస్, హార్మోన్ల అసమతుల్యత, జీవక్రియ సమస్యల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు

# జమ్మికుంట హౌసింగ్ బోర్డులో

# ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠాపన



■ భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన దశాబ్ది ఉత్సవాలు

**(జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి)** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో దశాబ్ది దుర్గామాత ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కాలనీ వాసులు ఆనందోత్సాహాల మధ్య దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు సముద్రాల విశ్వనాచార్యులు, కిషోర్ అయ్యగారు, హర్ష అయ్యగార్ల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత, నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల ప్రారంభంతో హౌసింగ్ బోర్డు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు, విజేందర్ రెడ్డి, రావుల రాజేశం, సుధాకర్ గౌడ్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# శీతాకాలంలో వీరికి శ్వాసకోశ సమస్యల ముప్పు ఎక్కువ..

# టీకా తీసుకోవాలంటున్న వైద్యులు..

అక్టోబర్ నెల వచ్చిందంటే శీతాకాలంలో వ్యాపించే ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి.



**కోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..**

ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి. కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నాయి. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని అమెరికా పీడియాట్రిక్స్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు.

**టీకా తీసుకున్నాక ఇవి సాధారణమే..**

ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది. ఒక అధ్యయనం ప్రకారం, 50 నుంచి 64 ఏళ్ల వయసువారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే ఇది లక్షణాలతో కూడిన ఫ్లూ వ్యాధిని నివారించడంలో 27 శాతం ఎక్కువ ప్రభావవంతంగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ కొత్త టీకా తీసుకున్నవారిలో సాధారణ ఫ్లూ టీకాతో పోలిస్తే దుష్ప్రభావాలు కొంత ఎక్కువగా కనిపించినట్లు వెల్లడైంది.

**అక్టోబర్ అనుకూలం..**

ఫ్లూ టీకా తీసుకోవడానికి అక్టోబర్ అనుకూలమైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. టీకా తీసుకున్న తర్వాత రక్షణ ఏర్పడడానికి సుమారు రెండు వారాలు పడుతుంది. అయితే ఆ తర్వాత కూడా శీతాకాలంలో టీకాలు అందుబాటులో ఉంటాయి. మరోవైపు శిశువులు, వృద్ధుల్లో తీవ్రమైన సమస్యలకు కారణమయ్యే ఆర్ఎస్‌వీ వైరస్ నుంచి రక్షణ పొందడం కూడా ముఖ్యం. 75 ఏళ్లు పైబడినవారు, 50 నుంచి 74 ఏళ్ల మధ్య వయసులో అధిక ముప్పు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కొందరు వ్యక్తులు ఈ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గర్భధారణ చివరి దశలో టీకా తీసుకోవడం ద్వారా పుట్టబోయే శిశువుకు కూడా రక్షణ కల్పించవచ్చని చెబుతున్నారు. అయితే వయసు, ఆరోగ్య పరిస్థితి, గతంలో తీసుకున్న టీకాలను బట్టి సరైన నిర్ణయం తీసుకోవడానికి వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు

# ఈ ప్రభుత్వానికి ఎంప్లాయింట్ పాలసీనే లేదు

ఎన్నికలకు ముందు 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ అంటూ ఆశలు చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్.. మూడేళ్లయినా ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకే అపాయింట్‌మెంట్ లెటర్లు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం గప్పాలు కొడుతుందన్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.

ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో 2023 తర్వాత న్యూ ఎంప్లాయింట్ పాలసీ అని గూగుల్‌లో కొట్టి చూడండి.. ఈ ప్రభుత్వానికి ఎంప్లాయింట్ పాలసీనే లేదని దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. ఇదే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీఎస్ ఐపాస్ ద్వారా దాదాపు 20-22 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ప్రభుత్వంలో దాదాపు లక్షా 75వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. వీళ్లు వచ్చినప్పుడు ఒకటేసంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలిస్తమని చెప్పారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు.. ఇవాళ్టికి జాబ్ క్యాలెండర్ లేదు.. 2 లక్షల ఉద్యోగాలు లేవన్నారు.

గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలనే ఇవాళ్టికి కూడా మేం నింపుతున్నమని..

వాళ్ల ఖాతాలో వేసుకుని నేడు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫీయింబర్స్‌మెంట్ పేద పిల్లలు, మధ్యతరగతి పిల్లలు చదువుకునేందుకు ఒక ఆయుధం.. దాన్ని కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా నిర్వీర్యం చ్ట?స్తున్నది చూస్తున్నం. హైదరాబాద్‌లో అయితే ముఖ్యంగా.. ఒకప్పుడు న్యూయార్క్, డల్లాస్ అని కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు గొప్పగా చెప్పుకునేవాళ్లం.

ఇవాళ గుంతల రోడ్లు హైదరాబాద్‌కు చిరునామాగా మారిపోయినయన్నారు. ఎక్కడ చూసిన దోమలు.. దోమల మందు వాడుతలేరు.. బ్లీచింగ్ చేయడం లేదు.. ఫాగింగ్ లేదు.. చిన్న చిన్న రోడ్లను కూడా రిపేర్ చేస్తలేరు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న కాబట్టి చెప్తున్నా.. అప్పుడెప్పుడో పీజేఆర్ బతికున్నపుడు ప్లాస్టిక్ కుండలో, మట్టికుండలో పట్టుకొచ్చి రోడ్లమీద ధర్నాలు చేస్తుండే.. వచ్చే వేసవిలో మళ్లీ రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే సమయం వస్తది.. అందుకు రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలన్నారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం





## హీరోలకు పాన్ ఇండియా మోజు ఎక్కువైంది

ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలుగు సినీ పరిశ్రమలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యంగా స్టార్ హీరోల ప్రాజెక్ట్ ఎంపికలు, రచయితల తగ్గుతున్న ప్రాధాన్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కామ్రేడ్ కళ్యాణ్ సక్సెస్ మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. స్టార్ హీరోలు గతంలో మాదిరిగా ఎక్కువ సినిమాలు చేయకపోవడంపై ప్రశ్నించగా.., కోన వెంకట్ దీనికి ప్రధాన కారణం పాన్ ఇండియా మోజు అని స్పష్టం చేశారు. మంచి కథలు దొరకడం లేదన్న హీరోల వాదనను ఆయన పూర్తిగా ఖండించారు. కథలు లేవు, రావట్లేదన్నది నేను ఒప్పుకోను. నాకు అవకాశం ఇస్తే, ప్రతి హీరో దగ్గర కొంతమంది కొత్త డైరెక్టర్లను, రీసెంట్‌గా వచ్చిన డైరెక్టర్లను ప్రతి వీకెండ్ తీసుకెళ్లి కూర్చోబెట్టగలను విత్ స్టోరీ” అని ఆయన బలంగా చెప్పారు. హీరోలు కేవలం లార్జర్ దెన్ లైఫ్ కథలు, భారీ వసూళ్లు, పాన్ ఇండియా, పాన్ వరల్డ్, హాలీవుడ్ స్థాయి లక్ష్యాలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.రూపొంది, ఆ తర్వాతే అల్టిమేట్‌గా పాన్ ఇండియా విజయాలుగా నిలిచాయని ఆయన గుర్తుచేశారు. కన్నడ చిత్రమైన “కాంతారా”ను కూడా ఆ భాష పరిశ్రమ కోసమే తీశారని, అది ప్రపంచవ్యాప్తంగా విజయం సాధిస్తుందని తీసినప్పుడు వారు ఊహించలేదని తెలిపారు. “కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో” అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రచయితలంటూ ఒక ప్రత్యేక విభాగం ఉండేదని, ఇప్పుడు దర్శకులే రచయితలుగా కూడా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. త్రివిక్రమ్, కొరటాల చలేదని తెలిపారు. “కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో” అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీచలేదని తెలిపారు. “కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో” అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళందోళశివ, బాబీ, హరీష్ శంకర్ వంటి దర్శకులందరూ మొదట రచయితలుగానే తమ కెరీర్‌ను ప్రారంభించారని, వారంతా తన అసిస్టెంట్లుగా పనిచేశారని కోన వెంకట్ గుర్తు చేసుకున్నారు. “వీళ్ళందరినీ చూసిన తర్వాత డైరెక్షన్ చేయకూడదని ఫిక్స్ అయ్యాను,” అని ఆయన అన్నారు. అదేవిధంగా దర్శకులకు ఉన్న గౌరవం, పారితోషికం రచయితలకు లభించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. “డైరెక్టర్ దగ్గరికి వచ్చేటప్పటికీ ఎందుకు ఇంత ఇవ్వాలి అని బేరం ఆడతారు, రైటర్స్ దగ్గరికి వచ్చేటప్పటికీ... ఇక వాళ్లు ఒకరోజు జూనియర్ ఆర్టిస్టులకి

## ఒకప్పుడు తినడానికి తిండి కూడా లేదు.. ఇప్పుడు కోట్ల ఆస్తులు..!

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇప్పుడు వెండితెరతో పాటు బుల్లితెర నటీమణులు కూడా ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంటున్నారు. తమ నటనతో పాటు వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నారు. అలాంటి వారిలో ఒకరు రష్మీ దేశాయ్. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ నటి.. ఇప్పుడు టెలివిజన్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అయితే ఆమె జీవితంలో ఎదురైన కష్టాల గురించి తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే!రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్ శుక్లాతో ఆమెకు జరిగిన గొడవలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ షో ద్వారా రష్మీకి మరింత గుర్తింపు లభించడంతో పాటు ఆమె వ్యక్తిగత జీవితం గురించి కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అప్పటికే టెలివిజన్ రంగంలో మంచి పేరు సంపాదించుకున్న ఆమెకు బిగ్‌బాస్ మరింత పాపులారిటీ తీసుకొచ్చింది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్



## ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు



బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 శనివారం నాటి ఎపిసోడ్ వచ్చేసింది. రాజా చేయి వేస్తే అనే పాటతో ఎప్పటిలాగే ఎనర్జిటిక్ స్టెప్పులతో ఎంట్రీ ఇచ్చారు నాగార్జున. ముఖ్యంగా బ్లాక్ డ్రెస్ లో మరింత స్టైలీష్ గా మెరిసిపోయారు. ముందుగా కంటెస్టెంట్స్ ఆట తీరు గురించి నేరుగా ప్రేక్షకులతో మాట్లాడారు నాగ్. ఇక నిన్నటి ఎపిసోడ్ లో ప్రారంభంలోనే చరణ్ తో రోహిత్ మాట్లాడుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు. షాలిని ఎక్కడ ఎలిమినేట్ అయిపోతుందోనని బాధగా ఉందంటూ చెప్పుకొచ్చారు. వెళ్లేవరకు నాతోనే ఉండరా..నాతో గొడవలేం పెట్టుకోకురా అని అంటుంది అంటూ తెగ ఏడ్చేశాడు లవర్ బాయ్ రోహిత్. అప్పుడే షాలిని వచ్చి అడగ్గా ఏం లేదంటూ కవర్ చేశాడు. ఇక తర్వాత ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు స్టార్ట్ చేశాడు నాగ్. షాలినిని కన్ఫెషన్ రూంకు పిలిచాడు నాగ్. నామినేషన్స్ టైంలో సెలబ్రెటీలంతా కలిసి ఎవర్ని నామినేట్ చేయాలో డిస్కస్ చేసి నామినేట్ చేశారా అని నాగార్జున అడగడంతో నాకు అలా అనిపించింది సార్ అంటూ చెప్పుకొచ్చింది. దీంతో అసలు వీడియో చూపించి షాలిని బండారం బయటపెట్టాడు నాగార్జున. ఎవరెవరిని నామినేట్ చేయాలి అని అగ్ని పరీక్ష బ్యాచ్ మాట్లాడుకుంటున్న వీడియోను ప్లే చేశాడు. దీంతో షాలిని ఫ్యూజుల్ అవుటయ్యాయి. నామినేషన్స్ గురించి డిస్కషన్ చేయొద్దని ప్రతివారం చెప్పాను. అందరూ ఆపేశారు కానీ మీరు మాత్రం మారడం లేదు. నువ్వు లూప్ లోకి వెళ్లడమే కాకుండా అదే లూప్ లోకి అందర్నీ లాగుతున్నావు. వాళ్లు కలిసి ఆడుతున్నారని వాళ్ల మీద అలిగేషన్స్ చేశావ్ కదా. ఇప్పుడు చేసింది మీరే అంటూ కడిగిపారేశారు నాగ్.ఇక అపూర్వను అరుపూర్వ అని పిలిచారు నాగ్. ఎందుకు పిలిచానని అడగ్గా.. ఎక్కువగా అరుస్తున్నా అంటూ ఆన్సర్ ఇచ్చింది. ఎక్కువగా అరుస్తున్నా సర్ అని అపూర్వ చెప్పడంతో మరి ఇంత తెలిసినదానివి అరవడం తగ్గించుకోవచ్చు కదా అని అంటాడు నాగార్జున.ఇక రాంప్రసాద్ ఎఫ్ఐఆర్ అని అంటే ఎఫైర్ అన్నాడని షాలినిని రెచ్చగొడుతున్నావ్ అంటూ వీడియో చూపించి మరీ గాలి తీశారు. దీంతో రాం ప్రసాద్ తనను పెళ్లి చేసుకోవడానికే వచ్చావా.. అబ్బాయిని సెట్ చేయాలా లాంటి మాటలు మాట్లాడారని

## బిగ్‌బాస్ ఐదో వారం నామినేషన్స్‌లో ఏడుగురు కంటెస్టెంట్స్.



. డేంజర్ జోన్‌లో ఉన్నది ఎవరంటే?

బిగ్ బాస్ తెలుగు 10వ సీజన్ హోరాహోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా నాలుగు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఐదో వారంలోకి అడుగు పెట్టింది. మొదటి వారం ఫ్లైత్ర ఎలిమినేట్ కాగా రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఇక మూడో వారం ఎలాంటి ఎలిమినేషన్ జరగలేదు. అయితే నాలుగో వారం అనూహ్యంగా సృష్టి వ్యాకరణం బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఇక సోమవారం అంటేనే బిగ్ బాస్ లో నామినేషన్ల రచ్చ ఉంటుంది. అయిదో వారం నామినేషన్ ప్రక్రియ కూడా రసవత్తరంగా సాగిందని తెలుస్తోంది. కంటెస్టెంట్ల ఒకరి తప్పులను మరొకరు చెప్తూ, మాటల యుద్ధానికి దిగారు. త్రిగుణ్, అపూర్వ, రోహిత్, ముఖేష్, వర్షిణి మధ్య ఎక్కువగా సంభాషణలు జరిగినట్టు ప్రోమోలు చూస్తే అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా అపూర్వ, త్రిగుణ్ మధ్య మాటల యుద్ధం ఎక్కువగా అయినట్టు కనిపిస్తోంది. మధ్యలో ముఖేష్, వర్షిణిల పేర్లను కూడా అపూర్వ తీసినట్టు అనిపిస్తోంది. మొత్తానికి ఐదో వారం నామినేషన్స్ కూడా హోరాహోరీగానే జరిగినట్లు తెలుస్తోందిబిగ్ బాస్ 10 తెలుగు సీజన్ అయిదో వారంలో త్రిగుణ్, అమన్, రోహిత్, శాలిని, అపూర్వ, రాంప్రసాద్, చరణ్ నామినేట్ అయ్యారని సమాచారం. ఇదిలాఉటే ఈ వారం హౌస్ లో డబుల్ ఎలిమినేషన్ పక్కాగా ఉంటుందని టాక్. ఎందుకంటే



## బ్లడీ రోమియోగా న్యాచురల్ స్టార్..

ప్యారడైజ్ తర్వాత లుక్కు మార్చిన నాని.. మేకోవర్ అదిరిపోయిందిగాటాలీవుడ్ స్టార్ హీరో నాని తన ప్రయోగాత్మక చిత్రాలతో ఎప్పుడూ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంటారు. పాత్ర డిమాండ్ చేస్తే ఎంతటి విభిన్న గెటప్‌కైనా సిద్ధపడే ఆయన, తాజాగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘బ్లడీ రోమియో’ కోసం పూర్తిగా కొత్త అవతారంలోకి మారిపోయారు. ఇటీవలి కాలంలో ది ప్యారడైజ్ సినిమా కోసం పూర్తిగా రగ్డ్, మాస్ లుక్‌లో కనిపించిన నాని, ఈ సినిమా కోసం అల్ట్రా-స్టైలిష్ అండ్ క్లాసీ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ కొత్త మేకోవర్‌కు సంబంధించిన లుక్ ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ డిజైనర్ ఆలిమ్ హకీమ్ చేతుల మీదుగా రూపుదిద్దుకున్న ఈ కొత్త లుక్‌లో నాని ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ట్రెండీ కర్లీ మల్లెట్ హెయిర్‌స్టైల్, దానికి తగినట్లుగా ధరించిన బ్లాక్ రౌండ్ సన్‌గ్లాసెస్ ఆయనకు సరికొత్త స్వాగ్‌ను తీసుకొచ్చాయి. దర్శకుడు సుజీత్ ఈ చిత్రం కోసం నానిని మునుపెన్నడూ చూడని సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈ భారీ యాక్షన్ డ్రామాను నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో నాని పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఒకవైపు నిపుణుడైన చెఫ్‌గా కనిపిస్తూనే, మరోవైపు ప్రమాదకరమైన ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్యాంగ్‌స్టర్ షేడ్స్‌ను ప్రదర్శించే సరికొత్త రోల్‌లో ఆయన నటిస్తున్నారు. “బ్లడీ రోమియో.. ది కిచెన్ ఓపెన్స్ సూన్” అంటూ వచ్చిన ప్రమోషనల్ అప్‌డేట్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. వంటశాల నేపథ్యంలో సాగే క్రైమ్ , యాక్షన్ డ్రామా ప్రేక్షకులకు ఒక కొత్త సినిమాటిక్ అనుభూతిని ఇస్తుందని చెప్పవచ్చు. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ లండన్‌లో ప్లాన్ చేశారు. రొటీన్ సినిమాలకు భిన్నంగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ నాని కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందఈ సినిమా షూటింఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిందిప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224